
www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 22 సెప్టెంబర్ 2023

5

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





అభ్యంతరాలు రాతపూర్వకంగా తెలపాలి : కలెక్టర్



ప్రజాశక్తి-నెల్లూరు : ఓటరు జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ లో భాగంగా జిల్లాలో నూతన పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ కేంద్రాల మార్పు తదితర అంశాలపై ఏవైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా తెలపాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్, రాజకీయ పార్టీల ప్రతినిధులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని ఎస్ఆర్ శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్ -2024 లో భాగంగా ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులు, అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ తదితర అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ వారాంతపు సమావేశం నిర్వహించారు. అధికారులతోపాటు వైసిపి ప్రతినిధి సురేంద్ర బాబు, టిడిపి ప్రతినిధి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి, భువనేశ్వర ప్రసాద్, బిజెపి ప్రతినిధి బి. శ్రీనివాస్, బి.ఎస్.పి ప్రతినిధి శ్రీరామ్, ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి ధరణి కుమార్ పాల్గొన్నారు.

టిడిపి, జనసేన మైత్రిపై గుర్రు..!

తెలుగు తమ్ముళ్ల విశ్వాసం -జనసేనకులు అతి విశ్వాసం

చంద్రబాబునాయుడు అరెస్ట్, రిమాండ్ విషయంలో దేశ, రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగిస్తోంది. ఇదే సమయంలో టిడిపి, జనసేన పొత్తు విషయంలోనూ అదే చర్చసాగుతోంది. 2024 ఎన్నికల్లో పొత్తు ఉంటుందా? లేదా అనే విషయంలో ఇరుపార్టీలు,ప్రజల మధ్య కొంత అనుమానం ఉంది. పవన్‌కళ్యాణ్ పొత్తు విషయం స్పష్టం చేయడంతో టిడిపి నేతలు విజయం సునాయసంగా ఉంటుందని భావిస్తున్నారు. తమ గెలుపుపై విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో జనసేన నేతల్లో అయో మయం. అనుమానాలు ఉన్నాయి. తమ నేతను సిఎం అభ్యర్థిగా ప్రకటిం చాలని, అప్పుడే పొత్తు ఉంటే బాగుంటుందని కొందరు వాదనలు తీసు కొస్తు న్నారు. 40 నుంచి 43 శాతం ఓటింగ్ ఉందంటున్న టిడిపి, 6 నుంచి 9 శాతం ఓటింగ్ ఉన్న జనసేన సమన్వయం ఇప్పుడు అనుమానం రేకిస్తుంది.

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

2024 ఎన్నికల్లో టిడిపి, జనసేన పొత్తు విషయంలో ఇరుపార్టీల నేతల మధ్య అయోమయం నెలకొంది. ఇప్పటి వరకు తామంటే తామంటూ టిడిపిలో కొందరు అభ్యర్థులు చెబుతున్నారు. ఇప్పుడు పొత్తు ఉంటుదని చెప్పడంతో రెండు పార్టీల్లోనూ అయోమయం నెలకొంది. ఎపిలో తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, విశాఖ వంటి జిల్లాల్లో జనసేన గత ఎన్నికల్లో మంచి ఓటింగ్ తెచ్చుకుంది. సామాజి కవర్గాల పేరుతో ఓట్లు చీలిపోయినట్లు తెలుస్తోంది. గత ఎన్నికల్లో జిల్లాలో జనసేన పార్టీకి ఆశించిన స్థాయిలో ఓట్లురాలేదు. తమ ఓట్లు శాతం ఎంతో తేలిపోయింది. జిల్లాలో జనసేనకు గతంలో కేవలం 3 శాతం మాత్రమే ఓట్లు వచ్చినట్లు తెలుస్తోంది. రెండు ఎంపి, పది అసెంబ్లీ స్థానాల్లో వైసిపి ఘన విజయం సాధించింది. ఇప్పుడు అధికారపార్టీపై వ్యతిరేకత ఉందనే ప్రచారం సాగుతోంది. మూడేళ్ల నుంచి మౌనంగా ఉన్న టిడిపి నేతలు ఇప్పుడు వరస కట్టారు. అభ్యర్థిని తానంటే, తాను అంటూ ముందుకొస్తున్నారు. నెల్లూరు నగరంలో పి. నారాయణ, నెల్లూరు రూరల్‌లో కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డితోపాటు అన్ని చోట్ల టిడిపిలోనే సీటు కోసం పోట్లాడుతున్నారు. జనసేన పార్టీలో నెల్లూరు నగరం నుంచి కేతంరెడ్డి వినోద్‌రెడ్డి, నెల్లూరు రూరల్ నుంచి ఎస్. మనుక్రాంత్‌రెడ్డి ప్రముఖంగా కనిపిస్తున్నారు. వినోద్‌రెడ్డి ఏడాది పాటు పవన్ ముఖ్యమంత్రి కావాలంటూ పవనన్న బాట అనే పోగ్రాం నిర్వహించారు. ప్రభు త్వంపై ఉన్న వ్యతిరేకత తమకు అనుకూలంగా ఉంటుందని, తాము అభ్యర్థులుగా పోటీ చేస్తామని జనసేన నేతలు చెబుతుండేవారు. పవన్ కళ్యాన్ చెబుతున్నా కింద స్థాయిలో కొందరు మెలిక పెడుతున్నట్లు తెలుస్తోంది. టిడిపితో పొత్తు విషయమై రెండేళ్ల నుంచి తమపార్టీ ముఖ్యనేతలతో పవన్‌కళ్యాన్ చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఒక్కసారిగా ప్రకటించడంతో తమకు ఏయే జిల్లాలో ఎన్ని స్థానాలు ఇస్తారు. ఎంపి ,ఎంఎల్ఎ స్థానాల పరిస్థితి ఏమిటి అనే విష యాల్లో అటు టిడిపి, ఇటు జనసేన నేతల మధ్య చర్చసాగుతోంది. రెండు పార్టీలు కలిసి పోటీచేస్తే మంచి ఫలితాలు వస్తాయని చెబుతున్నా తమ రాజకీయ భవిష్యత్తు విషయంలో ఇరుపార్టీల నేతల మధ్య కాస్త కంగారు కనిపిస్తోంది..

పవన్ సిఎం అభ్యర్థి అయితేనే..!

టిడిపి, జనసేన పార్టీల మధ్య పొత్తు విషయంలో జనసేన నేతలు కొత్త వివాదం తీసుకొస్తున్నారు. జిల్లాలోనూ, ఇతర జిల్లాలోనూ ముఖ్యనేతలు, అభిమానులు, కార్యకర్తలు కొత్త వాదన వినిపిస్తున్నారు. తమ నాయకులు 2024లో ముఖ్యమంత్రి కావాలని, అందుకు పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయని, ఆయనను సిఎం అభ్యర్థిగా ప్రకటిస్తే తమకు పొత్తు విషయంలో అభ్యంతరం లేదని చెబుతున్నారు. దీంతోపాటు 175 స్థానాల్లో కనీసం 75 అసెంబ్లీ, స్థానాలు, 12 ఎంపి స్థానాలు ఇవ్వాలనే వాదనలు ఆపార్టీ స్థానిక నేతలు చెబుతున్నారు. వైసిపిలోని కొందరు నేతలు, సోషల్ మీడియాల్లో టిడిపి, జనసేన పొత్తు కుదర కుండా ప్రచారం నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 100 స్థానాల్లో జనసేనకు మంచి బలం ఉందని, ఒంటరిగా పోటీచేసేనా గెలుస్తుందని పార్టీ ప్రచారం నిర్వహిస్తుంది. దీంతో జనసేన నేతలు తమ నేతను సిఎం అభ్యర్థిగా ప్రకటించాలని చెబుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ఈరెండు పార్టీల మధ్య పొత్తు ఎలాంటి పరిస్థితులకు దారితీస్తుందో చూడాలి.

నిమజ్జనం ఏర్పాట్లు

నెల్లూరు: వినాయక చవితి పండుగ సందర్భంగా నగర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు పూర్తి చేశామని నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ తెలియజేశారు. స్థానిక ఇరుకళల పరమేశ్వరి ఆలయం సమీపంలోని నిమజ్జనం ఘాట్ వద్ద వసతులను కమిషనర్ గురువారం పర్యవేక్షించారు. ఇంజనీరింగ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'స్పందన' ఫిర్యాదులు పరిశీలన

నెల్లూరు: నగర పాలక సంస్థ పరిధిలో స్పందన వేదిక ద్వారా అందుకున్న ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషనర్ వికాస్ మర్మత్ క్షేత్ర స్థాయిలో పర్యటించారు. స్థానిక లీలా మహల్ రోడ్డు, రిజిస్ట్రార్ ఆఫీస్ రోడ్డు, ఆర్.టి.ఏ కార్యాలయం పాత పంపింగ్ బావి, ధర్మాపేట ఎల్.ఐ. సి కార్యాలయం వెనుక వైపు తదితర ప్రాంతాలను సంభందించిన "జగనన్నకు చెబుదాం", స్పందన ఫిర్యాదులను కమిషనర్ అధికారులతో కలిసి గురు వారం పరిశీలించారు.

డికెడబ్ల్యులో 'స్వచ్ఛ భారత్'

నెల్లూరు: నగరంలోని డికె డబ్ల్యు కళాశాలలో నెహ్రూ యువ కేంద్ర ,ఎన్ఎస్ఎస్ సంయుక్త ఆధ్వర్యంలో నా భూమి నా దేశం -స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముందుగా విద్యార్థుల చేత స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించి ప్రతి విద్యార్థి చేత మట్టిని సేకరించారు. అనంతరం కళాశాల ప్రాంగణాన్ని శుభ్రం చేయించి పిల్లలకు అవగాహన కల్పించారు. జిల్లా యువజన అధికారి మహేంద్ర రెడ్డి ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కరుణ కుమారి. భారతి, ప్రసన్న పాల్గొన్నారు.

'నారాయణ'లో 'అల్జీమర్స్' డే

నెల్లూరు : ప్రపంచ అల్జీమర్స్ డే సందర్భంగా నారాయణలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అల్జీమర్స్ వ్యాధిపై అవగాహనకు సంబంధించిన పలు రకాల పోస్టర్లను న్యూరాలజీ వైద్యులు డాక్టర్ ఎన్.ఎస్. సంపత్ కుమార్, డాక్టర్ అనూష సైకియాట్రిస్ట్ డాక్టర్ ఇ. ఆనంద్ రెడ్డిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా నారాయణ హాస్పిటల్ న్యూరాలజీ విభాగాధిపతి డాక్టర్ ఎన్. ఎస్. సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 21వ తేదిన ప్రపంచ అల్జీమర్స్ దినోత్సవాన్ని జరుపుకుంటు న్నామన్నారు. నారాయణ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. శ్రీనివాసులు రెడ్డి , నారాయణ హాస్పిటల్ మెడికల్ సూపరిం టెండెంట్ డాక్టర్ బి. హరిప్రసాద్ రెడ్డి , న్యూరాలజిస్ట్ డాక్టర్ అనూష, ఏజీఎం ఎ.సి శేఖర్ రెడ్డి ఉన్నారు.

అంగన్‌వాడీలను ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలి

ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్



కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు : అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఎపి అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. గురువారం నగరంలోని సిఐటియు జిల్లా కార్యాలయంలో ఆ యూనియన్ నాయకులు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఆ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కె రెహనాబేగం మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారన్నారు. ముఖ్యమంత్రి గతంలో రాష్ట్రంలో పాదయాత్రలు నిర్వహించే సమయంలో అధికారంలోకి వచ్చిన వెంటనే వేతనాల పెంపు, ఉద్యోగభద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. తెలంగాణా రాష్ట్రంలో కంటె ఎక్కువ వేతనాలు ఆంధ్రరాష్ట్రంలో అంగన్‌వాడీలుగా పనిచేసే వారికి అందజేస్తామ న్నారన్నారు. వాటన్నింటిని గాలికి . పనిభారం పెంచారన్నారు. అంగన్‌వాడీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారం చూపాలంటూ స్థానిక ఎంఎల్‌ఎలకు సైతం వినతిపత్రం అందజేసినా ఫలితం లేదన్నారు.. తమ సమస్యలను పాలకుల దృష్టికి తీసుకెళ్ళేందుకు ఈ నెల 25న విజయవాడలో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్‌వాడీలకు కనీస వేతనంగా రూ.26వేలు అందజేయాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని అర్‌డిఒ, సబ్ కలెక్టర్ కార్యాలయాల ఎదుట ఈ నెల 22వ తేదిన ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23వ తేదిన ఆర్‌డిఓ కార్యాలయం ఎదుట సైతం ధర్నా చేస్తామని తెలిపారు. అంగన్‌వాడీ వర్కర్స్ హెల్పర్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు వై.సుజాతమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అంగన్‌వాడీలకు వెయ్యి రూపాయలు వేతనం పెంచి రూ.10 వేలు విలువ చేసే పనిభారం తమపై ప్రభుత్వం మోపిందన్నారు. అనంతరం ఎపి అంగ్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రూపొందించిన కరపత్రాలను నాయకులు ఆవిష్కరించారు. అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఎస్‌కె రజియా, జిల్లా జాయింట్ సెక్రటరీ ఎ.కామాక్షమ్మ జిల్లా సంయుక్త కార్యదర్శి టి.లక్ష్మి, నాయకురాలు కె.విజయలత,సిఐటియు జిల్లా నాయకులు కె.పెంచలనర్సయ్య పాల్గొన్నారు.

కలెక్టర్‌కు ప్రశంసలు

నెల్లూరు : గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో సర్వేలో జిల్లా మెరుగైన స్థానంలో ఉండడంతో విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ కలెక్టర్ హరి నారాయణన్ ను ప్రశంసించారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సంబంధిత కార్యదర్శులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో అమరావతి నుండి వర్చువల్ గా సమావేశమై జిల్లాల్లో సుస్థిర అభివద్ధి లక్ష్యాలలో భాగంగా మహిళల ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, విద్య, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం సరఫరా, గ్రాస్ ఎన్రోల్మెంట్ రేషియో అమలు, పలు అభివృద్ధి పనుల పురోగతి, జగనన్నకు చెబుదాం కార్యక్రమం అమలు తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ కాన్ఫరెన్స్ కు కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణం నుండి కలెక్టర్ యం. హరి నారాయణన్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 13790 క్లస్టర్లు ఉండగా 9570 క్లస్టర్లలో వాలంటీర్లతో 100 శాతం సర్వే పూర్తిచేసినట్లు వివరించారు. జడ్పి సీఈఓ చిరంజీవి ఇతర జిల్లా అధికారులు ఉన్నారు.

దళితుల భూములను పరిరక్షించాలి : సిపిఐ



ప్రజాశక్తి-కందుకూరు : మండలంలోని కరేడు గ్రామ దళితులకు భూములను ఆక్రమించిన వ్యక్తికి ఉలవపాడు రెవెన్యూ అధికారులు కొమ్ముకాస్తున్నారని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు ఆరోపించారు. గురువారం సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో బి సురేష్ బాబు మాట్లాడారు. 1998లో కరేడుకు చెందిన 34 మంది దళితులకు సర్వేనెంబర్ 1287 /3 నందు 8.50 సెంట్లు మెట్ట సీలింగ్ భూమిని ఒక్కొక్క దళితులకు 25 సెంట్లు చొప్పున డిఫారం పట్టాలిచ్చారన్నారు. అప్పటినుండి వారు సాగు చేసుకుం టున్నారన్నారు. ఓ వ్యక్తి దొంగ పాస్ పుస్తకం పుట్టించి ఆ భూమి తనదేనంటూ భయభ్రాంతులకు గురి చేస్తూ పొలంలో నివాసం ఉంటూ బెదిరిస్తున్నాడన్నారు. దీనిపై తహశీల్దార్ ఉదాసీనంగా వ్యవహరిస్తున్నా రన్నారు. దీనిపై కోర్టుకు వెళ్లగా రెండుసార్లు దళితులకే అనుకూలంగా వచ్చిందన్నారు. చివరకు కరేడు దళితులు హైకోర్టును ఆశ్రయిం చారన్నారు. ఆ పొలం కోర్టులో ఉంటే అక్కడ నివాసం ఉంటున్న కొండపనాయుడు పట్ల రెవెన్యూ అధికారులుఉదాసీనంగా ఉన్నారన్నారు. . ఆ భూమిలో ఉంటున్న కొండప నాయుడు పై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళితులకు న్యాయం చేయాలన్నారు. సిపిఐ నాయకులు వై ఆనందమోహన్, కోటేశ్వరరావు, కరెంటు దళితులు ప్రకాశం, కోటేశ్వరావు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి



మాట్లాడుతున్న ఎంఎల్ఎ మహీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని వెంకటాద్రిపాలెం గ్రామంలో రైతులు సాగు చేసుకుంటున్న భూములకు రీసర్వే సందర్భంగా న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ ఎం మహీధర్ రెడ్డి గురువారం అసెంబ్లీలో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాల్లో మహీధర్ రెడ్డి మాట్లాడుతూ వెంకటాద్రిపాలెం గ్రామంలో 999 ఎకరాల భూమిని 400 మంది రైతులు వందేళ్ల నుంచి సాగు చేసుకుంటున్నారన్నారు. వారికి ఎలాంటి హక్కులు వాటిపై లేవు.. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి రాష్ట్రంలో చేస్తున్న రీ సర్వే సందర్భంగా గ్రామ రైతులకు ఆ భూముల విషయంలో న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ మంత్రిని కోరారు. కందుకూరు నియోజ కవర్గంలో యానా దులకు ప్రభుత్వం గతంలో భూములు ఇచ్చిందని వారు వలస పోవడం వల్ల ఆ భూములను కొందరు వ్యక్తులు ఆక్రమించుకోగా రెవిన్యూ అధికారులు వారి పేర్లను రికార్డుల్లో నమోదు చేసిందన్నారు. వాటి విషయంలో చర్యలు తీసుకోవాలన్నారు.

శాసన మండలి ప్యానల్ వైస్ ఛైర్మన్‌గా

కంచర్ల శ్రీకాంత్



ఎంఎల్‌సి శ్రీకాంత్

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ శాసన మండలి ప్యానల్ వైస్ చైర్మన్‌గా ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్‌ను స్పీకర్ కొయ్యే మోషేను రాజు గురువారం నామినేట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ మాట్లాడుతూ తనని వైస్ చైర్మన్ గా నియమిం చడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా స్పీకర్ కి ధన్యవాదాలు తెలిపారు.

అన్నదానం మిన్న

గుడ్లూరు : గుడ్లూరు తూర్పుపాలెం యాదవ బజార్లో ఏర్పాటుచేసిన వినాయకుని విగ్రహం వద్ద గురువారం అన్నదానం నిర్వహించారు. గత నాలుగు రోజులు పాటు విశేష పూజలు అందుకుంటున్న ఈ గణనాథుడికి నాలుగవ రోజున అన్నదానం నిర్వహించడంతో స్థానికులు గ్రామస్తులు పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు సేకరించారు. దీంతో ఆ ప్రాంతంలో పండుగ వాతావరణం చోటుచేసుకుంది.

డిగ్రీ విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించబడిన స్టూడెంట్ ఇండక్షన్ ప్రోగ్రాం (దీక్షారంభ్) ముగింపు సమావేశంలో భాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవికుమార్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ గురువారం ఇచ్చారు. దీని ద్వారా విద్యార్థులకు కళాశాలను గూర్చిన సమగ్ర అవగాహనను కలిగించారు. సిలబస్, పరీక్ష విధానం, కళా శాల వెబ్సైట్ , లైబ్రరీ, స్టూడెంట్ సపోర్ట్ సర్వీసులు, వివిధ కమిటీలు,వారు నిర్వహించే కార్యక్రమాలు మొదలైన కళాశాలకు సంబంధించిన అనేక అంశాలపై సమగ్ర సమాచారాన్ని విద్యార్థులకు అందజేశారు. కళాశాలలోని సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులందరూ భవిష్యత్తులో ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలనే దక్పథంతో ముందుకు వెళ్లాలని విద్యార్థులకు బోధించారు. ఐ క్యు ఎసి కో-ఆర్డినేటర్ డాక్టర్ పి రాజగోపాల్ బాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నరేంద్ర ఏడుకొండలు ఉన్నారు.

కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు



నెల్లూరులో...

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్ : నారా చంద్రబాబు నాయుడు అరెస్టును నిరసిస్తూ గురువారం ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో టిడిపి జిల్లా కార్యాలయంలో రిలే నిరాహార దీక్షను దళితులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి హాజరైన మాజీ కేంద్రమంత్రి తానుబాక లక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ దళిత ద్రోహి అని, ఎస్సీ కార్పొరేషన్ నిధులను కాజేశారని ఆమె విమర్శించారు. దళితుల అభివద్ధికి ఎనలేని సేవలు చేసిన చంద్రబాబు నాయుడు పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించి రాక్షస ఆనందాన్ని జగన్ పొందుతున్నారని ఆమె విమర్శిం చారు. 2024లో ప్రజలు వైఎస్సార్సీపీ పార్టీకి తగిన బుద్ధి చెప్తారని, జగన్ ని శాశ్వతంగా జైలుకు పరిమితం చేసే రోజులు ముందున్నా యన్నారు. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివా సులురెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టును జాతీయస్థాయిలో అన్ని వర్గాల వారు ఖండిస్తు న్నారన్నారు. జిల్లా అధికార ప్రతినిధి కుమార్ కు బాలాజీ సిటీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షుడు మీదురు ప్రశాంత్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు అరవకిషోర్ ఎస్ఎస్ఎల్ నాయకులు పి నవీన్ జైలు రమణయ్య మాత కష్ణ కు వరకు నాగేశ్వరరావు చింతగుంట మంగమ్మ పాల్గొన్నారు.

ప్రజాశక్తి నెల్లూరు సిటీ : రాష్ట్రంలో అరాచక, రాక్షస పాలన సాగిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి పతనం ఆరంభమైందని ప్రజలందరూ తెలుసు కున్నారని టిడిపికి పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేంద్ర, రాష్ట్ర మాజీ మంత్రులు పనబాక లక్ష్మి, పొంగూరు నారాయణలు పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎస్సి, ఎస్టి నాయకులు భారీ ర్యాలీగా తరలివచ్చి నెల్లూరు టిడిపి కార్యాలయంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలో గురువారం పాల్గొన్నారు. ఈ దీక్షకు పనబాక లక్ష్మి, నారాయణ లు సంఘీభావం తెలిపి వారితో కలిసి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడారు. నియోజకవర్గ పరిశీలకులు కరీముల్లా, మాజీ జెడ్పిటిసి విజేత రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ అనురాధ పాల్గొన్నారు.

కందుకూరు : ౹ ా ం ా చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ కందుకూరులోని టిడిపి కార్యాలయం వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు గు ర ు వా ర ం కొ న సా గా ం ు ు . నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో, 8వ రోజు దీక్షలు చేపట్టారు. నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి దళిత సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు తో పాటు, నెల్లూరు పార్లమెంట్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కాకి ప్రసాదు, పలువురు ఎస్సీ సెల్ నాయకులు దీక్షలో కూర్చున్నారు. దీక్ష ముగింపు సందర్భంగా ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలను అభివద్ధి పథంలో నడిపి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన చంద్రబాబు నాయుడు అరెస్ట్, కోర్టు విచారణ వ్యవహారంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తప్పులు మీద తప్పులు చేస్తూనే ఉన్నారని విమర్శించారు. నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాయపాటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి చదలవాడ కొండయ్య ఉన్నారు.

నోడల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా 'అవెన్యూ'



ప్రజాశక్తి -నెల్లూరు : గ్లోబల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ డైరెక్టర్ రాక్వెల్ ష్రాఫ్, ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ మెల్బోర్న్‌తో పాటు రోటరీ నెల్లూరు ప్రతినిధి బందం, జిల్లా విద్యాధికారులతో కలిసి ఉపాధ్యాయులలో నోడల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా పని చేయడానికి ఆనందంగా ఉందని అవెన్యూస్ స్కూల్ కరస్పాండెంట్ పెనుబల్లి కృష్ణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. ఇండియా స్కూల్ ఎంగేజ్‌మెంట్ స్ట్రాటజీలో భాగంగా మెల్బోర్న్ విశ్వవిద్యాలయం నిధులతో నెల్లూరు జిల్లాలోని 20 ప్రభుత్వ పాఠశాలల్లో సామర్థ్య పెంపు కార్యక్రమం ద్వారా అమలు చేయబడిన కౌమార సాధికారత., పాఠ్యాం శాలు, డిజిటల్ ప్లాట్‌ఫారమ్ ,బోధనను అమలు చేయడం ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు రాక్వెల్ ష్రాఫ్ మాటలు ఉపాధ్యాయులు, విద్యార్థుల వ్యక్తీకరించిన అభ్యసన ఫలితాలు, నైపుణ్యాల అభివద్ధి స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు. ఈ ముఖ్యమైన సమావేశానికి సహకరించిన రోటరీ తక్షణ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వొమ్మిన నాగ సతీష్ బాబు, రోటరీ జిల్లా కార్యదర్శికొండా శేఖర్ రెడ్డిలకు పెనుబల్లి కష్ణ చైతన్య ధన్యవాదాలు తెలిపారు.

వెంకట సుబ్బారెడ్డికి నివాళి



ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కొత్త కోడూరు గ్రా మానికి చెందిన కావల్ రెడ్డి వెంకట సుబ్బారెడ్డి ఈ నెలలో హఠాన్మరణం చెందిన విషయం తెలిసిందే.. ఈ నేపథ్యంలో గురువారం వెంకట సుబ్బారె డ్డి కుమా రుడు, వైసిపి నాయకులు కావల్ రెడ్డి రంగా రెడ్డి ఆధ్వర్యంలో సంస్మరణ దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ వెంకటసుబ్బారెడ్డి హఠా న్మరణం బాధాకరమన్నారు. అయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదన్నారు. ప్రతి విషయంలో, ముఖ్యంగా వ్యవసాయంలో వెంకట సు బ్బారెడ్డి అందరికీ చేదోడు వాదోడుగా ఉంటూ పార్టీలకి అతీతంగా మంచి పేరు, ప్రఖ్యాతులు సంపాదించారని కొనియాడారు. అయన మర ణం తీరని లోటని పేర్కొన్నారు. అనంతరం వెంకట సుబ్బారెడ్డి చిత్ర పటా నికి పూలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళి అర్పించినవారిలో మాజీ జెడ్పిటీసి కావల్ రెడ్డి ర వీంద్రారెడ్డిగారి, వైసీపీ నాయకులు కోడూరు ది లీప్ కుమార్ రెడ్డి, ప్రముఖ న్యాయవాది కావ ల్ రెడ్డి సురేంద్ర రెడ్డి, నరేంద్ర రెడ్డి, వైసీపీ జిల్లా అ ధికార ప్రతినిధి తలమంచి సురేంద్ర బాబు, జి ల్లా కార్యదర్శి ఇసనాక రమేష్ రెడ్డి, బీజేపీ నా యకులు శ్రీనివాసులు రెడ్డి, ఆగాల శ్రీనివాసులు రెడ్డి ఉన్నారు.

వినికిడి యంత్రం వితరణ



వినికిడి యంత్రం అందజేస్తున్న పొన్నగంటి రామయ్య

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు తిక్కవరపు రామిరెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం సీఈసీ చదువుతున్న జక్కరాజుపాలెం కి చెందిన పేద విద్యార్థిని సిహెచ్ నిర్మల జ్యోతికి పొన్నగంటి రంగయ్య ,చిన్నమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు రూ. 26 విలువ గల వినికిడి యంత్రాన్ని గురువారం అందజేశారు. ఈ కార్యక్ర మంలో కళాశాల ప్రిన్సిపల్ కదిరి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. ఫౌండేషన్ వారు పేద విద్యార్థుల పట్ల చూపుతున్న ఆదరణ అభినందనీయమన్నారు. ట్రస్ట్ చైర్మన్ రామయ్యను అభినందించి సత్కరించారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ నరసింగరావు,సంఘ మాల్యాద్రి ,ట్రస్ట్ మేనేజర్ హనుమంతరావు, మున్నలూరి వెంకటేశ్వర్లు ,కళాశాల అధ్యాపకులు తొట్టెంపూడి సుబ్బారావు, ఓరుగంటి వెంకటేశ్వరరావు, చుండూరి బాబురావు పాల్గొన్నారు.

ఆర్‌టిసి రిక్వెస్ట్ స్టాఫ్ ఏర్పాటు



ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు వాసవి నగర్ వద్ద ఆర్టీసీ డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి గురువారం రిక్వెస్ట్ స్టాపును ఏర్పాటు చేశారు. డిపో మేనేజర్ పెద్దన్న శెట్టి మాట్లాడుతూ వాసవి నగర్ వాసుల విజ్ఞప్తి మేరకు గురువారం రిక్వెస్ట్ స్టాప్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఆర్టీసీ బస్సు ఇక్కడ ఆగేలా ఆర్టీసీ డ్రైవర్లకు సమాచారం అందించామన్నారు. త్వరలోనే కందుకూరు ఆర్‌టిసి డిపో నుంచి తిరుమలకు, శ్రీశైలానికి శాసనసభ్యులు మహీధర్ రెడ్డి సహకారంతో సూపర్ లగ్జరీ బస్సులను ఏర్పాటు చేస్తామని తెలిపారు. వాసవి నగర్ ప్రెసిడెంట్ ఇడుపులపాటి రంగారావు, ప్రధాన కార్యదర్శి అప్పల మధు, కోశాధికారి తాత సంపత్ కుమార్ ఆర్టీసీ డిపో మేనేజర్ కు వాసవి నగర్ వాసుల తరపున ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య మీడియా చైర్మన్ చక్కా వెంకట కేశవరావు, పేర్ల జనార్ధన్, తాళ్లూరి వెంకన్న, నీలిశెట్టి పూర్ణచందర్రావు, కొత్తూరు మస్తానయ్య, మెంటా వెంకట మాల్యాద్రి, ఇస్కాల సురేంద్ర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ

అక్టోబర్ 2 నుంచి సిపిఎం పాదయాత్ర



మాట్లాడుతున్న జి వెంకటేశ్వర్లు

ఉలవపాడు : జిల్లా సమగ్రాభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2 నుంచి 11 వరకు సిపిఎం ఆధ్వర్యంలో రామా యపట్నం పోర్టు నుంచి పాదయాత్ర ప్రారంభమై అక్టోబర్ 11న నెల్లూరు చేరుకుం టుందన్నారు. 13న నెల్లూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా జరుగు తుందని సిపిఎం కందుకూరు నియోజకవర్గ నాయ కులు జి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం ఉలవపాడు లోని వరిగ చేను సంఘంలోని కమ్యూనిటి హల్ వద్ద ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు ఎస్.డి. గౌస్ భాషా అధ్యక్షతన సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి వెంకటేశ్వర్లు మాట్లాడారు. మోడీ, జగన్ ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించాయన్నారు. వెనుకబడిన కందుకూరు ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివద్ధి చేస్తానని చెప్పిన పాలకులు ఆచరించలేదన్నారు. రామాయపట్నంలో మైనర్ పోర్టు ఏర్పాటు చేస్తున్నారని, మేజర్ పోర్ట్ అయితే యువతకు మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తాయన్న ఆశలు అడియాశలు అయ్యాయన్నారు. సిపిఎం మండల కార్యదర్శి జీవీబీ కుమార్ మాట్లాడుతూ రామాయపట్నం పోర్టు నిర్వాసితుల తోపాటు రైతులు, కూలీలు,కార్మికులు, యువత, విద్యార్థుల సమస్యలు పాదయాత్రలో ప్రస్తావిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 2న చేవూరులో ఉదయం 9గంటలకు ప్రారంభ సభ జరుగుతుందన్నారు. సిపిఎం ఉలవపాడు మండల నాయకులు కొమరగిరి వెంకటేశ్వర్లు, ఎస్. మాచర్లరావు, ఏలూరి నాగార్జున, కే.శేషమ్మ, దేవరకొండ కోటేశ్వరరావు, పొట్లూరి కోటేశ్వరరావు, ఎస్.కే మీరాసా, సిఐటియు నాయకులు సిహెచ్.ఇందిరా వతి ఉన్నారు.

తానా అంతర్జాతీయ కవయిత్రుల సమ్మేళనానికి

విశిష్ట అతిథిగా ఈశ్వరీభూషణం

ప్రజాశక్తి-కందుకూరు : ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ వేదిక ఈనెల 24న ప్రపంచ వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ అంతర్జాల శతాధిక కవయిత్రుల సమ్మేళనం నారీ.. సాహిత్య భేరి కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కందుకూరుకి చెందిన ప్రముఖ కవయిత్రి, రచయిత్రి,సమీక్షకురాలు, విశ్లేషకురాలు, శ్రీశ్రీ కళా వేదిక జాతీయ అధ్యక్షురాలు గడ్డం ఈశ్వరీభూషణం కు ఆహ్వానం అందింది. తానా అంతర్జాతీయ సమన్వయకర్త చిగురుమళ్ళ శ్రీనివాస్ ఆహ్వానం పంపించారు. నిరవధికంగా 13 గంటలు పాటు జరిగే ఈ కార్యక్రమంలో ప్రపంచ వ్యాప్తంగా 15 దేశాల నుంచి కవయిత్రులు ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొని కవితా గానం చేయనున్నారు. ఇంతటి గొప్ప సాహిత్య కార్యక్రమానికి విశిష్ట అతిథిగా తనను ఆహ్వానించినందుకు ఈశ్వరీభూషణం తానా అధ్యక్షులు నిరంజన్ శంగవరపుకి, నిర్వాహకులు డాక్టర్ ప్రసాద్ తోటకూరకి, సమన్వయకర్త చిగురుమళ్ల శ్రీనివాస్‌కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

పేడూరులో పంటకోత ప్రయోగం..

తోటపల్లిగూడూరు : మండలంలోని పేడూరు గ్రామంలో ఆర్థిక, గణాంక శాఖ వ్యవసాయ శాఖలు సంయుక్తంగా పంటకోత ప్రయోగం చేపట్టారు. మండల వ్యవసాయ శాఖ అధికారి శిరీష రాణి, వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన పంటకోత ప్రయోగాన్ని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి, కార్యాలయపు ఉపగణాంకాధికారిణి వై. శోభారాణి పర్యవేక్షించారు.

వివాహిత ఆత్మహత్య

తోటపల్లిగూడూరు : కుటుంబ కలహాల నేపథ్యంలో మనస్థాపం చెంది ఒడిశ్శా రాష్ట్రానికి చెందిన వివాహిత మతి చెందింది. ఈ ఘటన గురువారం చోటు చేసుకొంది. పోలీసుల వివరాల మేరకు తోటపల్లిగూడూరు మండలం, కోడూరు పంచాయతీ మహాలక్ష్మి పురం గమళ్లపాలెంలో ఒడిశా రాష్ట్రానికి చెందిన ప్రమీల ప్రార్ధన (43) ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. ఒడిశ్శా రాష్ట్రానికి చెందిన ఈ మహిళ గత ఆరేళ్ల నుంచి శరత్ హేచరీలో పనిచేస్తోంది. కుటుంబ కలహాల నేపథ్యంలో మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. సమాచారం అందుకున్న ఎస్ఐ జంపాని కుమార్ ఘటనా స్థలికి చేరుకొని, పోస్టుమార్టం కోసం ప్రమీల ప్రార్ధన మతదేహాన్ని నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.కేసు దార్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ జంపాని కుమార్ తెలిపారు.

'గురజాడ'కు నివాళి

నెల్లూరు : స్థానిక కొండాయపాళెం నగర పాలక ప్రాథమిక పాఠశాలలో గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమం నిర్వహించారు. గురువారం నిర్వహించిన పాఠశాల హెచ్ఎం ఎం.భాస్కర్‌రావు విద్యార్థుల నుద్దేశించి మాట్లాడారు.

సమాజానికి గురజాడ ఆదర్శప్రాయుడు

ప్రజాశక్తి-నెల్లూరు

వందేళ్ల క్రితం తన సాహిత్యంతో సమాజాన్ని మేలుకొల్పిన గురజాడ నేటి సమాజానికి సైతం ఆదర్శప్రాయుడని కసుమూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జి.వి.శేషయ్య అన్నారు. గురువారం సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో గురజాడ 161వ జయంతి కార్యక్రమం కసుమూరు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.విశేషయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గురజాడ చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తిని, అభ్యుదయాన్ని , సర్వమానవ సౌభ్రాతృత్వాన్ని విద్యార్థులు అలవరుచుకొని ఉత్తమ పౌరులుగా రూపొందాలని పిలుపునిచ్చారు. అనంతరం సాహితీ స్రవంతి జిల్లా కార్యదర్శి పి.గోపినాథ్ మాట్లాడుతూ సాంఘీక దురాచారాలను స్వయంగా చూసిన గురజాడ వాటిని పారద్రోలేందుకు తన సాహిత్యాన్ని ఆయుధంగా మలిచి వ్యవహారిక భాషలో సాహిత్యాన్ని సృజించాడన్నారు. మూఢాచారాల చీకట్లను తొలగిస్తూ గురజాడ వేసిన వెలుగుబాటల్లో అందరూ పయనిస్తూ అభ్యుదయం వైపు అడుగులు వేస్తూ సాగడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. చివరగా గురజాడ రచించిన దేశమును ప్రేమించుమన్నా అన్న గేయాన్ని ఆలపించారు.



మాట్లాడుతున్న ప్రధానోపా ధ్యాయుడు జి.వి.శేషయ్య

సుకుమార్‌తో వైసిపి నేతలు భేటి

ప్రజాశక్తి-దగదర్తి+కావలి వైసీపీలో కలకలం రేగి కాక పుట్టిస్తున్నట్లు అవుతుంది. బుధవారం కావలి నియోజకవర్గంలోని అనేమడుగు గ్రామంలో జరిగిన రాంప్రసాద్ రెడ్డి ఉత్తర క్రియలలో నాయకుల కలయిక సంభాషణలు కావలి వైసీపీలో కలకలం సష్టిస్తున్నాయి. గతంలో దగదర్తి మండలంలో రెండు మూడు స్థానాల్లో ఉన్న ఇద్దరు నాయకులు ప్రస్తుతం వైసీపీ బహిష్కృత నేతగా ఉన్న సుకుమార్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ విషయంలో అందరిలో ఆసక్తిని రేపుతోంది. జిల్లాలో వైసీపీలో పెద్ద వారు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైవి సుబ్బారెడ్డి సహకారంతో కావలి వైసీపీ సీటు కోసం ప్రయత్నిస్తున్నారని, దీనికి సదరు నాయకులు అంగీకారం తెలిపారు. పుకార్లు నియోజకవర్గంలో షికార్లు చేస్తున్నాయి.కావలి టిడిపి అభ్యర్థిగా కావ్య కష్ణారెడ్డి ఖరారు అయితే మండలంలోని రెండు మూడు స్థానాల్లో ఉన్న నాయకులు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పలు గ్రామాల నాయకులు కలిసి పయనించేందుకు సిద్ధమై ఉన్నారు. ఇప్పటికే ఆ దిశగా కావ్య కష్ణారెడ్డి వారితో చర్చలు జరిపి ఏర్పాట్లు చేసుకొని ఉన్నట్లు మండలంలో అందరు అనుకుంటున్నారు. మండలంలోని చౌటపుత్తడు గ్రామానికి చెందిన నాయకునికి మూడుసార్లు అవమానాలకు గురైతే సదరు విషయమై మండల స్థాయి నియోజకవర్గ స్థాయి నాయకులకు ఫిర్యాదు చేసిన తాను అవమానింపబడ్డానని ఆవేదన వ్యక్తం చేయడం గమనార్హం. మండలంలో జగనన్న ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతిపక్ష పార్టీ నాయకులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. సదరు సమస్య విషయమై అధికారులతో చర్చించి సమస్యను పరిష్కరించని కారణంగానే నేడు మండలంలో జగనన్న ఇల్లు శంకుస్థాపనకు సైతం నోచుకోకపోవడం కారణమైంది. దగదర్తి మండలం నాయకుల పయనం సుకుమార్ రెడ్డి వైపు లేదా కావ్య కష్ణారెడ్డి వైపా అన్న చర్చ జోరుగా సాగుతోంది. మొదటి నుండి బలంగా ఉండగా తదనంతరం టిడిపి అధికారంలోకి వచ్చిన వైసీపీ అభ్యర్థి అయిన రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి మండలవాసులు పట్టం కట్టడం గమనార్హం. మండలంలో ప్రస్తుతం వైసిపి గడ్డు పరిస్థితిని ఎదుర్కొంటుంది.



అక్షర చైతన్యం-2 పరీక్ష పై అవగాహన

ప్రజాశక్తి-అనంతసాగరం:వయోజన విద్య ద్వారా నిరక్ష్యరాసులకు అభ్యాసం నిర్వహించిన 18 ఏళ్ల పైబడిన వయోజనులకు సెప్టెంబర్ 24నుంచి మండలంలోని 46 సెంటర్ల లో అక్షర చైతన్యం-2 కార్యక్రమం ఉంటుందని ఎంపీడీఓ మధుసూదన్ రావు అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో అక్షర చైతన్యం 2పరీక్ష నిర్వహణ, విధి విధానాలపై విద్యా సంక్షేమ సహాయకులకు, పరీక్ష నిర్వహణ సెంటర్ లలోని పరిశీలకులుగా నియమించబడిన పాఠశాల ఎంటిలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అక్షర చైతన్యం-2పరీక్ష నిర్వహణ, విధివిధానాలు గురించి ఎలా నిర్వహించాలి, ఎలా మార్కులులు వేయాలి, ఆన్లైన్ ఏ విధంగా చేయాలి అనే అంశాలపై వయోజన విద్య జిల్లా సూపర్వైజర్ ఎల్ రాంకుమార్, మండల విద్యాశాఖ అధికారి-1 బాలకష్ణారెడ్డి, మండల విద్యాశాఖ అధికారి-2 ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పరీక్షను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. సంక్షేమ సహాయకులు ద్వారా సంబందిత కేంద్రాలకు పరీక్షా మెటీరియల్ పంపిణీ చేశారు.


మాట్లాడుతున్న ఎంపిడిఒ

ఎస్‌సి వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు:బిజెపి ప్రభుత్వం మాదిగ ఉప కులాలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సెప్టెంబర్ 18 నుంచి 22 వరకు జరుగుతున్న ఐదు రోజుల అత్యవసర పార్లమెంట్ సమావేశంలో ఎస్‌సి వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి మాట నిలబెట్టు కోవాలని ఎంఎస్‌పి జిల్లా కన్వీనర్ పందిటి అంబేద్కర్ మాదిగ డిమాండ్ చేశారు.గురువారం నెల్లూరు ముంబై జాతీయ రహదారి పై మహజన సోషలిస్ట్ పార్టీ , ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలను గత తొమ్మిది ఏండ్లుగా బీజేపీప్రభుత్వం మోసం చేస్తుందన్నారు. ఈ సమావేశాల లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టకపోతే బిజెపి తెలుగు నేలపై బీజేపీ అగ్రనేతలు ఎలా అడుగుపెడతారో చూస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సోంపల్లి హజరత్ మాదిగ, మల్లికార్జున మాదిగ, దుడ్డు రవి మాదిగ, మంద నాగరాజు, మహిళా నేతలు పాల్గొన్నారు.

అర్జీలకు పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో వచ్చిన అర్జీలను త్వరితగతిన పరిష్కారం చూపాలని ఆత్మకూరు ఎంపీపీ కేత వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వం ప్రతిష్మాత్మకగా నిర్వహిస్తున్న గడప గడపకు మన ప్రభుత్వం గ్రీవెన్స్ ట్రాకింగ్ గురించి పంచాయతీ కార్యదర్శులకు డిజిటల్ అసిస్టెంట్లకు అవగాహణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కేతా వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గడప గడప అర్జీలకు అతి ప్రాముఖ్యతను ఇస్తూ అన్నీ సచివాలయాల్లో ఉన్న సమస్యలకు త్వరితగతిన పూర్తిచేసేలా ట్రాకింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి కషి చేస్తుండటం అభినందనీయం అని కొనియాడారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్ లు, ఎంపీడీఓ ఐజాగ్ ప్రవీణ్, ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఎమ్మెల్యే ఆఫీసు సిబ్బంది. ఫరూక్ అలీ పాల్గొన్నారు.

సచివాలయాల్లో తనిఖీలు

ప్రజాశక్తి-సీతారామపురం:మండలంలోని అయ్యావారిపల్లి, సింగారెడ్డి పల్లి సచివాలయాలను గురువారం తహశీల్దార్ ఎంవి. సుధాకర్ రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాజరు, మూమెంట్ రిజిస్టర్, సిబ్బంది విధి నిర్వహణ రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క సచివాలయ సిబ్బంది సచివాలయం లో పనివేళల్లో అందుబాటులో ఉండాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ ఖచ్చితంగా వేయాలని, సాయంత్రం 3నుంచి 5 గంటల వరకు అందరూ అందుబాటులో ఉండి స్పందన కార్యక్రమం నిర్వహించాలన్నారు.సచివాలయం లో సేవలను పెంచాలని తెలిపారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి భార్గవి, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్ పాల్గొన్నారు.

వెంగళరావునగర్‌లో మాసోత్సవాలు

ప్రజాశక్తి-ఉదయగిరి:మండల పరిధిలోని వెంగళరావు నగర్ అంగన్వాడి సెంటర్లో గురువారం పౌష్టికా ఆహార మాసోత్సవ కార్యక్రమం లో సిడిపిఒ పచ్చవ లావణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్కువ ఖర్చుతో ఎక్కువ శక్తిని అందించే ఆహారాన్ని ఎలా తయారు చేసుకోవాలో గర్భిణులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల నుంచి అందించే సేవలను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్యం కలిగి ఉండాలని కోరారు. అదేవిధంగా గర్భిణులు, బాలింతలు ఎలాంటి ఆహారం తీసుకోవాలనే అంశంపై అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలకు సరఫరా అయిన పలు రకాల పౌష్టికాహారం ను సర్పంచ్ మొద్రు తిరుపతి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూపర్వైజర్, బాలింతలు, గర్భిణులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

వాగు పోరంబోకు స్థలంలో హద్దులు ఏర్పాటు

ప్రజాశక్తి ఆత్మకూరు అర్బన్: ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలోని వీవర్స్ కాలనీ ప్రాంతంలోని వాగు పోరంబోకుతో పాటు నెల్లూరు పాలెం పరిధిలో ఉన్న వాగు ఆక్రమణలు సరి చేస్తామని ఆత్మకూరు ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి .వెంకటేశ్వర్లు. తెలిపారు. ఇటీవల ఆత్మకూరు పట్టణంలోని వీవర్స్ కాలనీ సమీపంలో కొందరు ఆక్రమించుకొని భూమి చదును చేశారంటూ తమకు రాబడిన ఫిర్యాదు నేపథ్యంలో పూర్తిగా పరిశీలన జరిపి ఇరిగేషన్ రెవెన్యూ శాఖల సమన్వయంతో అక్కడ తమ భూమిని గుర్తించామని ఆ భూమికి హద్దులు ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.. ముందు వాగు పూర్తిగా సరిహద్దు ఏర్పాటు చేసిన తర్వాత ఆ హద్దులో ఉన్న ఆక్రమణలు పూర్తిగా తొలగిస్తామని తెలిపారు.. తమ వద్ద ఉన్న రికార్డుల ప్రకారము ఈ ప్రాంతం పూర్తిగా 90 ఎకరాల ఇరిగేషన్ వాగు స్థలం ఉన్నదని ఇక్కడ సర్వే చేసిన తర్వాత ఈ ప్రాంతంలో తమ హద్దులను ఏర్పాటు చేస్తామని ఇదే విషయాన్ని జిల్లా కలెక్టర్ వారికి కూడా తెలియపరుస్తున్నట్లు వారు తెలిపారు.


మాట్లాడుతున్న ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి .వెంకటేశ్వర్లు.

జాతీయ రహదారి దిగ్బంధం

దగదర్తి-ప్రజాశక్తి:మాన్యశ్రీ మందకష్ణ మాదిగ ఆదేశాల మేరకు. దగదర్తి మండలం అల్లూరు రోడ్డు దగ్గర రహదారి సుమారు 30 నిమిషాల పాటు జాతీయ రహదారి దిగ్బంధంతో సుమారు కిలోమీటర్ మేర వాహనాలు నిలిచిపోవడం జరిగింది. ఎమ్మార్పీఎస్. ఎంఎస్పి ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే ప్రవేశపెట్టాలని ప్రధాన డిమాండ్. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చి ఈ చివరి పార్లమెంటు సమావేశాల్లో కూడా మా బిల్లును ప్రవేశపెట్టకపోతే భారతీయ జనతా పార్టీ మాదిగల అన్యాయం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు పాల్గొన్నారు.


దగదర్తిలో

ప్రజాశక్తి-కావలి రూరల్ :మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎస్‌సి వర్గీకరణ సాధించాలంటే మాదిగ ప్రజలందరూ రోడ్లు ఎక్కాల్సిందే అన్న పిలుపు మేరకు ఈరోజు ఎమ్మార్పీఎస్ ,ఎం ఎస్ పి, ఆధ్వర్యంలో దగదర్తి మండలం అల్లూరు రోడు రైల్వే బ్రిడ్జి 5 వ జాతీయ రహదారి పైన రాస్తారోకో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూఈనెల 18 నుండి 22 వరకు జరుగుతున్న ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్లో షెడ్యూల్ కులాల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో నెల్లూరు జిల్లా ఇన్‌ఛార్జ్ సూరిపాక వాసుదేవరావు మాదిగ, ఎంఎస్‌పి జిల్లా కో కన్వీనర్ కోలగట్ల రమేష్ మాదిగ, ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ అదశన వేణు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా మహిళా విభాగం నాయకురాలు దేరా జానకి మాల, తదితరులు పాల్గొన్నారు.


కావలిరూరల్‌లో

అక్షర చైతన్యంపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి:అక్షర చైతన్యం పరీక్ష ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మండల విద్యాశాఖ అధికారి-2 తోట శ్రీనివాసులు పేర్కొన్నారు. గురువారం స్థానిక స్త్రీశక్తి భవనంలో ఆదివారం జరగబోయే అక్షర చైతన్యం పరీక్షకు సంబంధించి అన్ని పంచాయతీల సెక్రటరీలు సచివాలయ సంక్షేమ విద్య సహాయకులు వాలంటీర్లకు మండల అభివద్ధి అధికారిణి దేవరకొండ ఈశ్వరమ్మ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంఇఒ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ15 సంవత్సరాల పైబడిన యువతీ యువకులు ఈ అక్షర చైతన్యం పరీక్షకు హాజరయ్యే విధంగా ప్రతి పంచాయతీలోని సచివాలయ సెక్రటరీలు, సంక్షేమ విద్యా సహాయకులు, వాలంటీర్లు బాధ్యత తీసుకొని అందరూ హాజరయ్యే విధంగా చూడాలని పలు సూచనలు చేశారు. సమావేశం లో అక్షర చైతన్యం మండల కోఆర్డినేటర్ షేక్ బాదుల్లా, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, సంక్షేమ విద్యా సహాయకులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంఇఓ

న్యాయం చేయండి సారూ..

ప్రజాశక్తి-కావలి:నా కొడుకు, కోడలు నన్ను ఇబ్బంది పెడుతూనే ఉన్నారు. పోలీసు వారే నన్ను కాపాడాలి. స్థానిక రైల్వేరోడ్‌లోని జర్నలిస్టు క్లబ్‌లో అరుంధతిపాళెంకు చెందిన చేవూరు జయలక్ష్మి పత్రికా సమావేశంలో పేర్కొన్నారు. చేవూరు జయలక్ష్మి భర్త చనిపోవడంతో అప్పుడు ఇంట్లోకి కొడుకు, కోడలు అక్రమంగా చొరబడి తల్లినైన నన్ను తిడుతూ బయటకు పంపించేసి ఆ ఇంటిని సొంతం చేసుకోవాలని చూస్తున్నారని తెలిపారు. సదరు ఈ విషయంపై స్థానిక ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు ఇవ్వగా, సదరు ఎస్ఐ, సిఐ శ్రీనివాసరావు సంబంధిత వ్యక్తులు కొడుకు కోడలిని పిలిచారు. సమస్యను సానుకూలంగా పరిష్కరించుకోవాలని చెప్పారు. తల్లి ఉండగా మీకెలా ఇప్పుడు ఆస్తి వస్తుంద?ని, ఆమెను ఎవరు చూస్తే వారికి ఆమె రాసిస్తుందని అంతవరకు ఎవరూ కూడా ఆమె నుండి ఆస్తిని లాక్కోవడం కానీ, లేదా అక్రమంగా చొరబడి ఉండడం కుదరదని మీరు ఆమె మాట వినాలని తెలిపారు.ఈసంఘటనతో ఆగ్రహించిన మా కొడుకు తన భార్య మాటలు విని నాపై పరుష పదజాలంతో మాట్లాడడమే కాక, కర్రలతో దాడులు చేసేందుకు వెనుకాడబోమని హెచ్చరించారని జయలక్ష్మి తెలిపారు..నా కొడుకు, కోడలు ఈ విషయంపై పోలీస్ స్టేషన్ లో తేల్చుకునేందుకు రాగా పోలీసువారు కూడా ఆమెకే హక్కులు ఉన్నాయని చెప్పారు. చేసేదేమి లేక వత్తాసు పలకడానికి వచ్చిన నాయకులు పోలీసువారిపైనే అభియోగాలు మోపడం సరికాదన్నారు.. నావిషయంలో పోలీసువారు నాకు అన్ని విధాలా సహకరిస్తున్నారని తెలిపారు. న్యాయం నా వైపు ఉండడంతో సహించలేని నా కొడుకు కోడలు కొంతమందిని వెంటేసుకుని తిరుగుతూ నాపై జులుం ప్రదర్శిస్తున్నారని తెలిపారు.నా సమస్యను పరి ష్కరించి న్యాయం చేయవలసినదిగా పోలీసువారిని మిక్కిలి మనస్సుతో కోరుతున్నానని తెలిపారు. తన భర్త ఇంటిలో నేను ప్రశాంతమైన జీవితం కూడా గడపలేని దుర్భర స్థితికి నన్ను దిగలాగుతున్నారని ఆమె అన్నారు.




సన్మానం చేస్తున్న దృశ్యం

విశ్రాంత ఉపాధ్యాయునికి సన్మానం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్:ఆత్మకూరు పెన్షనర్ల సంఘం ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావును ఆయన చేసిన సేవలు గుర్తించి గురువారం అభినందన సభ ఏర్పాటు చేయడం జరిగింది. విశ్రాంత లక్కు కష్ణ ప్రసాద్ మాట్లాడుతూ ఈ అభినందన సభలో సుధాకర్ రావు ఉపాధ్యాయ వత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులు వారి పట్ల చూపిన ప్రేమ అభిమానాలను వారితో కలిసి పనిచేసిన చాంద్ బాషా , ఫరీద్ భాష జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారని అన్నారు. పెన్షనర్ల సంఘం అధ్యక్షులు శ్రీరాములు, ప్రసాద్, శ్రీరామ్ మూర్తి, వేము పెంచలయ్య లకు కష్ణ ప్రసాద్ అక్షరాస్యత ఉద్యమ పొదుపు లక్ష్మీ పథకం తదితర సామాజిక కార్యక్రమాలను 40 సంవత్సరాల క్రితమే అత్యంత సామాజిక స్పృహ కలిగిన వ్యక్తిగా సుధాకర్ రావు అని కొనియాడారు. సుధాకర్ రావు పల్లెపాడు డైట్ లెక్చరర్ గా ఆయనకు గల విశేషాలు అనుభవంతో గొప్ప పేరును సంపాదించుకున్నారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విశ్రాంత ఉపాధ్యాయులు సుధాకర్ రావును పూలమాలలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు.



కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-కావలి:కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి , నియోజకవర్గ అభివద్ధి పై అఖిలపక్షం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు కరపత్రం 1 విడుదల చేశారు. శుక్రవారం కావలి పట్టణంలోని రైల్వే రోడ్‌లోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో మీడియా సమావేశంలో విడుదల చేసిన కరపత్రం 1లోని అంశాలను వివరిం చారు.ఈ సందర్భంగా వేదిక కన్వీనర్ కరవది భాస్కర్, వేదిక నాయకులు చింతాల వెంకట్రావు, జ్యోతి బాబురావు, కొప్పర్తి నాగరాజు, పబ్బ సాయి, ఎల్. లక్ష్మిరెడ్డి తదితరులు మాట్లాడారు. పట్టణాన్ని కాలిపోరియా నగరంగా తీర్చిదిద్దిన మహిమాన్విత ఎం.ఎల్.ఏ. రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కి "అభివద్ధి - అవినీతిరహిత" అభినందన మందార మాల పేరుతో కరపత్రం విడుదల చేశామన్నారు.

రీ-సర్వేపై సమావేశం

ప్రజాశక్తి-దగదర్తి :మండలంలోని ఐతంపాడు తురుమెల్ల చౌటపుత్తెడు గ్రామాల్లో జరుగుతున్న రి సర్వే పై తహశీల్దార్ కష్ణ ప్రసాద్ సర్వే సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జగనన్న భూ శాశ్విత హక్కు పత్రాన్ని అందించాలని ఉద్దేశంతో రీ సర్వే కార్యక్రమం తీసుకొచ్చారని తెలిపారు. గ్రామాల్లో రీ సర్వే జరిగేటప్పుడు ఏ ఒక్క అధికారైన డబ్బులు తీసుకొని వాళ్ల పేర్లు నమోదు చేసినట్టు తెలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అంతేగాక అక్రమాలకు పాల్పడిన వారిపై జిల్లా ఉన్నతాధికారులు నివేదికను పంపడం జరుగు తుందని వారన్నారు. కార్యక్రమ ంలో ఈ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ, డిప్యూటీ తహశీల్దార్ చెంచయ్య, సర్వే అధికారులు పాల్గొన్నారు.

కావలిలో అన్నదానం

ప్రజాశక్తి-కావలి: ఈ నెల 17నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తున్న సేవా పక్వాడాలో భాగంగా గురువారం కొనదిన్నె గిరిజన కాలనీలో అన్నదానం నిర్వహిం చారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 200 మందికి అన్నదానం చేశారు. ఈసందర్భంగా రెడ్ క్రాస్ చైర్మన్ డి రవిప్రకాష్ మాట్లాడుతూ, సేవా పక్వాడ సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతీ ప్రాంతంలో కనీసం 5 రక్తదాన శిబిరాలు, 5 సేవా కార్యక్రమాలు, 5 అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రతినిధులు పద్మావతి, వెంకటేశ్వరరెడ్డి, కష్ణవేణి, టీం సేవియర్స్ వినీల్, సుశాల్, భార్గవ్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్ క్రీడా పోటీలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలు, సెలక్షన్స్ 14 సంవత్సరాల నుండి 17 సంవత్సరాల లోపు బాల బాలికలు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రారంభించారు. అథ్లెటిక్స్, (పరుగు పందెంలో) జేమ్స్, త్రోస్‌లు, టెన్నికాయిట్ , యోగ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను స్థానిక ఎంపీడీఓ ఐజాక్ ప్రవీణ్ , ఎంఇఒ నజీర్ బాషా, 20వ వార్డు కౌన్సిలర్ సురా భాస్కర్ రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ మల్లికార్జున ప్రధానోపాధ్యాయులు సిహెచ్ అనంతలక్ష్మి నియోజకవర్గం స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తిరుపతయ్య సిహెచ్ సురేష్ నియోజకవర్గం ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు. 22వ తేదీ శుక్రవారం జూనియర్ వాలీబాల్ బాల బాలికలు ఖోఖో, షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాంశాలు, పెరుగుతాయని ఆర్గనైజేషన్ వారు తెలియజేశారు.

ఉదయగిరి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తా

ప్రజాశక్తి-ఉదయగిరి: అన్నీ విధాలుగా వెనుకబడిన ఉదయగిరి ప్రాంతాన్ని అభివద్ధి చేసేందుకు ఉదయగిరి జిల్లా ఏర్పాటే శరణ్యమని జిల్లా సాధన ముఖ్య నేతలు డాక్టర్ కె. వేణుగోపాల్, షేక్ దస్తగిరి అహమ్మద్, షేక్ ఖాదర్ బాషా వెంగళరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం రాత్రి దుత్తలూరు ఎ.సి.కాలనీ లో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. జిల్లాతో కలిగే ప్రయోజనాలను గ్రామస్తులకు వివరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు, ప్రకాశం, కడప జిల్లాల్లో 21 మండలాలతో కూడిన మెట్ట ప్రాంతాలు అన్నీరంగాల్లో పూర్తిగా వెనుకబడి ఉందన్నారు. ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేసి అభివద్ధి చేయాల్సిన కనీస బాధ్యతను ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఎన్నికల్లో ఓటు కోసం వచ్చే నేతల ముందు ఉదయగిరి జిల్లా ఏర్పాటును ప్రధాన డిమాండ్ గా వినిపించాలని కోరారు. జిల్లా ఏర్పాటుతోనే వెనుకుబాటు నివారణకు పరిష్కారం రచ్చ బండలో ఉద్యమ నేతల స్పష్టీకరణ చేశారు. ఇప్పటి దాకా నడిపిన ఉద్యమ క్రమాన్ని వివరించారు. కార్యక్రమంలో నేతలు యనమల రతయ్య, గొల్లపల్లి శ్రీను, యనమల శ్రీనివాసులు, సొంగా సుధాకర్, శ్రీ గొల్లపల్లి రమణయ్య కాలనీ వాసులు పాల్గొన్నారు.



నినాదాలు చేస్తున్న టిడిపి నాయకులు

కొనసాగుతున్న టిడిపి నిరసన దీక్షలు

ప్రజాశక్తి-కావలి.

నియోజవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బా నాయుడు ఆధ్వర్యంలో టీడీపీ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు గురువారం 8వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనారిటీ నేతలు, మైనారిటీ విభాగం సభ్యులు నియోజకవర్గంలోని తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులందరూ అధికసంఖ్యలో కూర్చున్నారు. పార్టీ శ్రేణులు "అక్రమంగా అరెస్టు చేసిన చంద్రబాబుని వెంటనే విడుదల చేయాలి", "సైకో సిఎం డౌన్ డౌన్", "చేతకాని సీఎం దిగిపోవాలి", "సైకో పోవాలి- సైకిల్ రావాలి", "తెలుగుదేశం పార్టీ వర్ధిల్లాలి", "మాలే పాటి నాయకత్వం వర్ధిల్లాలి" అంటూ నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాలేపాటి సుబ్బానాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ నేతలు అబ్దుల్ హఫీజ్, షేక్. ఖాదర్ బాషా(ఇట్టు), షఫీ,షేక్. మస్తాన్, గుత్తికొండ కిషోర్ బాబు, సురేంద్ర, మాలేపాటి నాగేశ్వరరావు, ఇబ్రహీం, బొట్లగుంట శ్రీహరి నాయుడు, తదితర నాయకులు పాల్గొన్నారు.

నేడు జగనన్నకు చెబుదాం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు నియోజకవర్గం చేజర్ల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు జగనన్నకు చెబుదాం (స్పందన) కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు కలెక్టర్ హరి నారాయణన్ ఒక ప్రకటన ద్వారా తెలిపారు. జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలపై అర్జీలను అందజేయాలని కోరారు. గ్రామ స్థాయిలో సమస్యల పరిష్కారంపై ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

మెరుగైన వైద్యసేవలందించాలి

ప్రజాశక్తి-కావలి రూరల్

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో సెప్టెంబర్ 15వ తేదీ నుండి జగనన్న ఆరోగ్య - సురక్ష కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో ఏఎన్ఎంలు ,కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పిం చారు. ప్రాథమిక వైద్య పరీక్షలతో ఆరోగ్య పరిస్థితిని గుర్తించి అనంతరం ఈ నెల 30వ తేదీ నుండి ప్రతి గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నారు.కార్యక్రమంలో ఆశ వర్కర్లు, లక్ష్మీ సంధ్య, హరిత, సుబ్బయ్య, వెంకట రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

పేకాట రాయుళ్లు అరెస్ట్

ప్రజాశక్తి-కావలి రూరల్

మండల పరిధిలోని సర్వాయ పాలెం పంచాయతీ మాతినేనీ వారి పాలెం గ్రామంలో పొలాల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని కావలి రూరల్ ఎస్ఐ సుమన్ వారి సిబ్బందితో పట్టుకున్నారు. వారి వద్ద నుండి 4,200 రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా మండల పరిధిలో ఎక్కడైనా పేకాట గంజాయి వివరాలు తెలిస్తే తెలియ జేయాలని కోరారు.

వేతనాలు చెల్లించకపోతే విధులు బహిష్కరిస్తాం

ప్రజాశక్తి-ఉదయగిరి: పంచాయతీ కార్మికులకు రావాల్సిన ఏడు, 12 నెలల వేతనాలు చెల్లించకపోతే సమ్మె బాట పడతామని సిఐటియు జిల్లా నాయకులు గడ్డం నాగేశ్వరరావుతో కావలి డివిజనల్ అధికారిని రాధా మాధవి లతకు వినతి పత్రంను పంచాయతీ కార్మికులు అందజేశారు. గురువారం స్థానిక సచివాలయం బిట్-1 సందర్శనకు వచ్చిన ఆమెకు పంచాయతీ కార్మికులు సమస్యల వినతిపత్రం అందజేశారు. ఈ పనిచేయుచున్న పారిశుద్ధ్య సిబ్బందికి 7 నెలల జీతాలు, పి.డబ్ల్యుఎస్ పంపు ఆపరేటర్లకు గ్రామపంచాయతీ సిబ్బందికి 12 నెలల వేతనాలు చెల్లించాలన్నారు.కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు వెంకట రవణమ్మ, రోశమ్మ, నాగమ్మ, అలేఖ్య, సువార్తమ్మ, వెంకటమ్మ, ధనమ్మ, రమణమ్మ, వెంకటయ్య, బాబు, లాజర్ పాల్గొన్నారు.

రికార్డులు సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు:మండలంలోని విరువూరు, పెద్దిరెడ్డిపల్లి సచివాలయాలను గురువారం ఎంపిడిఓ శ్రీదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులను పరిశీలించారు. సచివాలయ ఉద్యోగులు రికార్డులను ఎప్ప టికప్పుడు సక్రమంగా సిద్ధం చేయాలని తెలిపారు. సమయపాలనతో విధులు నిర్వహించాలని , ప్రతి రోజూ సమ దుస్తులు ధరించి విధులకు హాజరు కావాలి అలా కాకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమ సర్వేలు త్వరగా పూర్తి చేయాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అన్నవరంలో ఉపాధిహామీ పనులు

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని అన్నవరం గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా గురువారం గ్రామ సచివాలయం వద్ద ఉదయగిరి నియోజక వర్గం సమన్వయ కర్త శ్రీ మేకపాటి రాజగోపాల్ రెడ్డి మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు శ్రీ పాలవల్లి మాలకొండా రెడ్డి, సింగిల్ విండో ప్రెసిడెంట్ రవీంద్రరెడ్డి, వైఎస్సార్సీపీ నాయకులు ఇస్కా మదన్ మోహన్ రెడ్డి, సర్పంచ్ లు రావి ప్రసాద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-జలదంకి: మండలంలోని అన్నవరం గ్రామంలో వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు, ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీలో మొత్తం 25మంది మహిళలు పాల్గొన్నారు. మొదటి, రెండవ, మూడవ బహు మతుల వారికి బహు మతులు అందజేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు పాలవల్లి మాలకొండా రెడ్డి, ఎస్ఐ ఆదిలక్ష్మి, సర్పంచ్ గుమ్మడి రమేష్, కార్యదర్శి రేవతి, సచివాలయం సిబ్బంది, వినాయక చవితి ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కావలిరూరల్:కావలి రూరల్ మండలం తుమ్మలపెంట పంచాయతీ మూర్లవారిపాలెం గ్రామ వాస్తవ్యులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు మోర్ల సురేష్ ఉత్తర క్రియల కార్యక్రమానికి గురువారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు హాజరై వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ గ్రామ మండల అధ్యక్షులు వాయిల మస్తాన్, ప్రధాన కార్యదర్శి మోర్ల సురేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సిడిపిఒ సౌజన్య

పౌష్టికాహారంతో ఆరోగ్యం

ప్రజాశక్తి కావలి రూరల్ :జాతీయ పౌష్టిక ఆహారం వారోత్సవాల్లో భాగంగా కావలి మండల పరిధిలోని సర్వాయపాలెం పంచాయతీ కోనేటి వారి పాలెం గ్రామం అంగన్వాడి కేంద్రంలో పిల్లల తల్లులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఒ సౌజన్య పాల్గొని ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏటా సెప్టెంబర్ ఒకటి నుంచి 30వ తేదీ వరకు జాతీయ పౌష్టికాహార వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహార ఆ వైశ్యకతను వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక పోషకలు గల ఆహార పదార్థాలను ఎలా తయారు చేసుకోవచ్చు వైద్య సిబ్బంది ఐసిడిఎస్ అధికారులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఎ.విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు హిమ బిందు, వాసంతి, మస్తానమ్మ, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF DISTRICT MUNSIF CUM JUDICIAL MAGISTRATE, GUMMIDIPOONDI
O. S. No. 122 OF 2019

D. Gunasekar .... Plaintiff
Vs
1. D. Rathinammal
2. Tmt. CH.Jothi ..... Defendants

To
D2 - Tmt. CH. Jothi,
W/o CH. Hari babu,
Plot No. 25, Jonnavada Village,
Bujji Reddypalayam Mandalam,
Nellore District, A.P -524 305.

Madam,

The plaintiff filed a suit against the 1st defendant and you for the relief of declaration that the execution of Settlement Deed by the 1st defendant in favour of you dated 05.07.2016 with S.R.O. Gummidipoondi in Document No. 2620/2016 is null and void. The above case is posted on 19.10.2023 for your appearance. Hence you will appear before the Hon'ble Court on 19.10.2023 at 10.30 a.m. If you have any objection, you may appear in person or through an Advocate on the said day. If you fall to do so, you will b set exparte.

R. MANICKAVELU, M.A., B.L.,
Advocate, Ponneri - 601 204
Mobile No. 8754685865.